హామీలు నెరవేర్చలేని అసమర్థ ప్రభుత్వం



అద్దంకిలో డీఈకి వినతి పత్రం ఇస్తున్న పానెం చిన హనిమిరెడ్డి కార్యకర్తలు, నాయకులు



విద్యుత్‌శాఖ డీఈకి వినతి పత్రం అందిస్తున్న సమన్వయకర్త యడం బాలాజీ

- ఎన్నికల ముందు కరెంటు చార్జీలు పెంచం.. అని చెప్పిన కూటమి
- వచ్చాక ట్రూఅప్ చార్జీల పేరుతో మోత
- 'వైఎస్సార్ సీపీ పోరుబాట'లో నాయకుల ధ్వజం
- ధర్నా, ర్యాలీలతో దద్దరిల్లిన అద్దంకి, పర్చూరు, చీరాల
- ప్రజల నుంచి విశేష స్పందన

అద్దంకి: విద్యుత్ చార్జీలను పెంచింది ముమ్మాటికీ టీడీపీ ప్రభుత్వమే అని అందరికీ తెలుసు.. మీరేదో దాన్ని వైఎస్సార్ సీపీ ప్రభుత్వంపై రుద్దాలని చూస్తే నమ్మే ఎర్రిబాగుల వాళ్లు ఎవరూ లేరని అద్దంకి వైఎస్సార్ సీపీ నియోజకవర్గ సమన్వయకర్త పానెం చినహనిమిరెడ్డి అన్నారు. విద్యుత్ చారిజల పెంపుపై రాష్ట్ర వ్యాప్తంగా వైఎస్సార్ సీపీ ఇచ్చిన పోరుబాట కార్యక్రమంలో భాగంగా శుక్రవారం పట్టణంలోని ఆ పార్టీ కార్యాలయం నుంచి కార్యకర్తలు, నాయకులతో ర్యాలీగా బయలుదేరి, విద్యుత్ కార్యాలయం ముందు ధర్నా ర్వహించారు. అనంతరం విద్యుత్‌శాఖ అద్దంకి డివిజన్ డీఈ మస్తాన్‌రావుకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా చినహనిమిరెడ్డి మాట్లాడుతూ.. అమలు చేయాలేని సూపర్ సిక్స్ పథకాల హామీతో గద్దెనెక్కిన కూటమి ప్రభుత్వం దోపిడీ ప్రభుత్వంగా మారిందన్నారు. ఏదో విధంగా సీఎం కుర్చీపై ఎక్కడం కోసం సూపర్ సిక్స్ పథకాలను ఎర చూపి ప్రజలను మోసం చేసింది కూటమి ప్రభుత్వం కాదా అని ప్రశ్నించారు. వచ్చిన ఆరు నెలల్లోనే 30 శాతం మేర విద్యుత్ చార్జీలు పెంచి, ఏమీ ఎరగనట్టు, సీఎం, స్థానిక విద్యుత్‌శాఖ మంత్రి ఆ మరకను వైఎస్సార్ సీపీకి పూయాలని చూస్తే నమ్మే వారే ఎవరూ లేరన్నారు.

దోపిడి, దౌర్జన్యాలే టీడీపీ నైజం..

విద్యుత్‌చార్జీల పెంపుతో ప్రజల నడ్డి విరవడమే కాకుండా దౌర్జన్యాలు దోపిడీ ప్రభుత్వంగా మారిందన్నారు. మట్టి దోపిడి, ఇసుక దోపిడి, క్వారీల్లో దోపిడి ప్రతి దానిలో దోపిడీ జరుగుతోందన్నారు. నేడు ఏ పథకమూ నేరుగా లబ్ధిదారునికి చేరు పరిస్థితి లేదన్నారు. గతంలో నేరుగా ప్రతి పథకం లబ్ధిదారుడికి అందించిన ఘనత వైఎస్సార్ సీపీ ప్రభుత్వానిదేననే విషయం మీ కార్యకర్తలకు కూడా తెలుసునన్నారు. అమలు చేయలేని హామీలతో అధికారం పొంది, ఇచ్చిన హామీలు నెరవేర్చని పరిస్థితుల్లో, కొద్ది కాలంలోనే మీ పార్టీలోని ప్రతి కార్యకర్త సిగ్గుతో తల వంచుకునే పరిస్థితి రాబోతోందన్నారు. తొలుత కార్యాలయంలో మాజీ ప్రధాని మన్మోహన్‌సింగ్ చిత్ర పటానికి పూల మాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు జ్యోతి హనుమంతరావు, పట్టణ అధ్యక్షుడు కాకాని రాధాకృష్ణమూర్తి, ఒకటో వార్డు కౌన్సిలర్ బాలూ, కో అప్షన్ సభ్యుడు బాషా, కొల్లా భువనేశ్వరి, చిట్టిబాబు, పట్టణ నాయకులు, చక్రాయపాలెం సర్పంచ్ నగేశ్, శింగరకొండపాలెం ఎర్రిబోయిన తిరుపతయ్య, ఈదా శ్రీనివాసరెడ్డి, గూడా శ్రీనివాసరెడ్డి, సోమా శ్రీనివాసరెడ్డి, మాజీ ఎంపీపీ గోరంట్ల శివాజీ, కౌన్సిలర్ జబ్బార్, దేవినేని కృష్ణ, జంపని రాజా, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, నియోజకవర్గంలోని ఐదు మండలాల నుంచి వచ్చిన మండలస్థాయి నాయకులు, కార్యకర్తలు వినియోగదారులు పాల్గొన్నారు.

కూటమికి ప్రజలే బుద్ధి చెప్తారు

- వైఎస్సార్ సీపీ ఇన్‌చార్జి కరణం వెంకటేష్
- విద్యుత్ డీఈ కార్యాలయం వరకు ర్యాలీ, వినతిపత్రం అందజేత

చీరాల: కేటమి ప్రభుత్వం కరెంటు చార్జీలను ఇబ్బడిముబ్బడిగా పెంచి ప్రజలపై మోయలేని భారాన్ని మోపిన కూటమి సర్కార్ తీరుకు నిరసనగా వైఎస్సార్ సీపీ ఆధ్వర్యంలో ఆందోళనలు జరిగాయి. శుక్రవారం వైఎస్సార్‌సీపీ ఇన్‌చార్జి కరణం వెంకటేష్ ఆధ్వర్యంలో రామకృష్ణాపురం క్యాంపు కార్యాలయం నుంచి ర్యాలీగా వచ్చి వాడరేవులోని వీఆర్ఎస్ అండ్ వైఆర్ఎన్ కళాశాల వద్ద ఉన్న వైఎస్సార్ విగ్రహానికి నివాళులర్పించారు. అనంతరం ప్లకార్డులు ధరించి డిప్యూటీ ఇంజినీర్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించి డీఈకి వినతి పత్రాన్ని అందించారు. ఈ ర్యాలీలో ప్రభుత్వ విధానాలు, పరిపాలనపై నినాదాలు చేశారు.



వాడరేవు రోడ్డులో వైఎస్సార్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న ఇన్‌చార్జి కరణం వెంకటేష్, నాయకులు

ఈసందర్భంగా వెంకటేష్ మాట్లాడుతూ అధికారంలోకి వచ్చి ఏడునెలలు అయిన టీడీపీ సర్కార్ ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చకపోగా వారిని మాయ మాటలతో మభ్యపెట్టే కుట్ర జరుగుతోందన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాకముందు తాము అధికారంలోకి వస్తే నయాపైసా కూడా విద్యుత్ చార్జీలు పెంచమని ప్రజలుకు హామీ ఇచ్చారు. కానీ ఏడు నెలల తిరగకముందే దోపిడీకి సిద్ధమయ్యారని విమర్శించారు. ప్రజలపై వందల కోట్లు బారం పడుతుందని, ఒక్కో ఇంటికి రూ.1000 నుంచి రూ.1500 పెరుగుతాయన్నారు. దీన్ని ప్రజలంతా ఒక్కటై ప్రభుత్వాన్ని నిలదీయాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. వైఎస్సార్‌సీపీ పెంచిన విద్యుత్‌చార్జిలను ప్రభుత్వం తగ్గించకపోతే రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనలు తీవ్ర తరం చేస్తామన్నారు. ఎస్సీ, ఎస్టీలకు 200 యూనిట్లు ఉచితంగా విద్యుత్ టీడీపీ హయాంలో సక్రమంగా అమలు చేయకపోవడం, ఎస్సీ, ఎస్టీలను నమ్మక ద్రోహం చేశారన్నారు. మున్సిపల్ చైర్మన్ జంజనం శ్రీనివాసరావు మాట్లాడుతూ.. ప్రజలను అన్ని విధాలుగా మోసాలకు గురిచేసిన టీడీపీ సర్కార్‌పై అప్పుడే అసంతృప్తి వ్యక్తమైందని, ప్రజలు చేసిన తప్పును గుర్తు తెచ్చుకుని బాధ పడుతున్నారన్నారు. అనంతరం విద్యుత్ డీఈ జాన్‌థామస్‌కు వినతిపత్రాన్ని అందించారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్ జైసన్‌బాబు, మాజీ ఎంపీపీ గవిని శ్రీనివాసరావు, కౌన్సిలర్లు కీర్తి వెంకటరావు, గుంటూరు ప్రభాకరరావు, గొట్టిపాటి ఎబినేజర్, కె.అరుణ్, యాతం మేరిబాబు, వాసిమళ్ల బ్రదర్స్, గోసాల అశోక్, టి.రాంబాబు, అమృతరావు, రాజ్‌కుమార్, అద్దంకిరెడ్డి, అధిక సంఖ్యలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. కార్యక్రమానికి ముందుగా వెంకటేష్, నాయకులు క్యాంపు కార్యలయంలో మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్‌కు నివాళులర్పించారు.



చీరాల డీఈ జాన్‌థామస్‌కు వినతిపత్రాన్ని అందిస్తున్న వెంకటేష్, నాయకులు

బూటకపు హామీలతో మోసగించిన కూటమి

- పర్చూరు వైఎస్సార్ సీపీ సమన్వయకర్త యడం బాలాజీ

పర్చూరు (చినగంజాం): కూటమి ప్రభుత్వం ప్రజలను బూటకపు హామీలతో మోసగించిందని పర్చూరు వైఎస్సార్‌సీపీ సమన్వయకర్త యడం బాలాజీ అన్నారు. కూటమి ప్రభుత్వం చేపట్టిన విద్యుత్ చార్జీల పెంపునకు నిరసనగా మాజీ సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ఇచ్చిన పిలుపు మేరకు పర్చూరులో శుక్రవారం నిరసన ర్యాలీ కార్యక్రమాన్ని సమన్వయకర్త యడం బాలాజీ ఆధ్వర్యంలో చేపట్టారు. ముందుగా స్థానిక ఎస్సీ కాలనీలో వైఎస్సార్ విగ్రహం దగ్గర నుంచి నియోజకవర్గంలోని వైఎస్సార్‌సీపీ నాయకులతో కలిసి నిరసన ర్యాలీ కార్యక్రమాన్ని నిర్వహించారు. అక్కడి నుంచి నాయకులు వెంట రాగా పర్చూరు విద్యుత్ శాఖ డీఈ కార్యాలయం వరకు ర్యాలీగా వెళ్లి డీఈ ఎస్ రమేష్‌కు వినతి పత్రం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ముందుగా మాజీ ప్రధాని మన్మోహన్‌సింగ్ మృతి దురదృష్టకరం అని అందుకు పర్చూరు వైఎస్సార్ సీపీ తరపున సంతాపం ప్రకటిస్తున్నట్లు తెలిపారు. రాష్ట్రంలో ప్రజలకు కూటమి ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీ, బీసీలకు 200 యునిట్లు ఉచిత కరెంటు ఇస్తామని మేనిఫెస్టోలో హామీ ఇచ్చి హామీలను వమ్ము చేసిందని ఆయన విమర్శించారు. పేద బడుగు బలహీన వర్గాల మీద కూటమి ప్రభుత్వం కరంటు చార్జీల రూపంలో పెనుభారాన్ని మోపి పేద వాని నడ్డి విరిచే కార్యక్రమాన్ని చేపట్టిందని అన్నారు. పెంచిన కరంటు చార్జీలను పూర్తిగా తగ్గించాలని, పేదలపై పెనుభారం పడకుండా వారికి అండగా వైఎస్సార్ సీపీ ఎల్లప్పుడు అండగా ఉంటుందని ప్రభుత్వానికి హెచ్చరిక చేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి పాలెపోగు రాంబాబు, పార్టీ సీనియర్ నాయకులు కొల్లా వెంకటరావు, ఆసోది బ్రహ్మానందరెడ్డి, పర్చూరు మండల కన్వీనర్‌లు కఠారి అప్పారావు, ఇంకొల్లు మండల కన్వీనర్ బండారు ప్రభాకరరావు, చినగంజాం మండల కన్వీనర్ మున్నం నాగేశ్వరరెడ్డి, కోట శ్రీనివాసరావు, లంక శివ, కంచనపల్లి రమేష్, గోగుల పూర్ణ, తులసి శివనాగేశ్వరరావు, వైరామకృష్ణ, కొల్లా వెంకట సుబ్బారావు చౌదరి, షేక్ బాజీ, ముస్లిం, మైనార్టీ నాయకుడు షేక్ మహబూబ్ సుభాని తదితరులు పాల్గొన్నారు.

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

ప్రాంతీయ కార్యాలయం, ఒంగోలు,
ఆంజనేయ కాంప్లెక్స్, భాగ్యనగర్, 2వ లేన్, ఒంగోలు, ప్రకాశం జిల్లా-523001.

స్వాధీనత ప్రకటన

(రూల్ 8(1)) సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002) (స్థిరాస్తుల కొరకు)

ఇందుమూలముగా, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ప్రాంతీయ కార్యాలయం, ఒంగోలు అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారు సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం 2002 (54 ఆఫ్ 2002) క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 లోని రూల్ 3 తో చదవబడే సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారములను వినియోగించుకుంటూ దిగువ తెలిపిన రుణగ్రహీతలు / హామీదారులకు డిమాండ్ నోటీసు అందుకున్న తేదీ నుండి 60 రోజులలోపు నోటీసులో తెలిపిన బకాయిలను మరియు తదుపరి వడ్డీని చెల్లించమని కోరడమైనది.

సదరు మొత్తాన్ని తిరిగి చెల్లించుటలో రుణగ్రహీతలు / హామీదారులు విఫలమైనందున సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ యొక్క రూల్ 8తో చదువుకొనవలసిన సదరు చట్టం ద్వారా సెక్షన్ 13(4) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ దిగువ సంతకందారు దిగువ వివరించిన ఆస్తిని దిగువ తెలిపిన తేదీలలో స్వాధీనం చేసుకొన్నారని రుణగ్రహీతలు మరియు సాధారణ ప్రజానీకానికి ఈ నోటీసు ద్వారా తెలుపడమైనది.

రుణగ్రహీతలు సెక్యూర్డు ఆస్తుల విమోచనం కొరకు గడువు లభ్యతపై సదరు చట్టంలోని సెక్షన్ 13 యొక్క సబ్- సెక్షన్ (8) లోని నిబంధనలు గమనించగలరు.

రుణగ్రహీత మరియు సాధారణ ప్రజానీకానికి ఇందుమూలముగా హెచ్చరించునది ఏమనగా, సదరు ఆస్తితో ఎవరూ ఎట్టి లావాదేవీలు జరుపరాదు. సదరు ఆస్తితో జరిపే ఎటువంటి లావాదేవీలైనా బకాయి మొత్తం వడ్డీ & ఖర్చులతో సహా యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ప్రాంతీయ కార్యాలయం, ఒంగోలు వారి చార్జీకి లోబడి ఉంటాయి.

సంతరావూరు బ్రాంచ్ — బ్రాంచ్ మేనేజర్ పేరు: శ్రీ అశ్విన్ విమల్ — ఫోన్ నెం. 9452936121

1 — రుణగ్రహీత(లు)/తనఖాదారు(లు)/హామీదారు(లు)/సహ-పూచీదారు(లు): (1). శ్రీ. గేర మనోజ్ కుమార్, తండ్రి: మాణిక్య రావు, 8-176, దగ్గుబాడు గ్రామం, కారంచేడు మండలం, బాపట్ల జిల్లా, ఆంధ్రప్రదేశ్-523190. (2). శ్రీ. గేర మాణిక్య రావు, తండ్రి: సోమయ్య, 8-176, దగ్గుబాడు గ్రామం, కారంచేడు మండలం, బాపట్ల జిల్లా, ఆంధ్రప్రదేశ్-523190. (3). శ్రీ. గేర కోటేశ్వర రావు, తండ్రి: సోమయ్య, దగ్గుబాడు గ్రామం, కారంచేడు మండలం, బాపట్ల జిల్లా, ఆంధ్రప్రదేశ్-523190.
డిమాండ్ నోటీసు తేది: 27.09.2024, స్వాధీనత నోటీసు తేది: 24.12.2024
బకాయి మొత్తం: రూ. 9,36,675/- (అక్షరాల తొమ్మిది లక్షల ముప్పై ఆరు వేల ఆరు వందల డెబ్బై ఐదు రూపాయలు మాత్రమే) నోటీసు అందిన తేది నుండి 60 రోజులలోగా చెల్లించవలెను.
స్థిరాస్తి వివరములు: బాపట్ల జిల్లా, కారంచేడు మండలం, దగ్గుబాడు గ్రామం & పంచాయతీ, హరిజనవాడ, సర్వే నెం. 168/3, అసెస్‌మెంట్ నెం. 1204 & 1205, డోర్ నెం. 9-50 & 8-176 నందు శ్రీ గేర కోటేశ్వర రావు & శ్రీ గేర మాణిక్య రావు పేరున గల 242.00 చ॥గ॥ లేదా 202.40 చ॥మీ॥ స్థలం మరియు అందులోని ఆర్‌సిసి రూఫ్ గల రెసిడెన్షియల్ బిల్డింగ్ యావత్తు ఆస్తికి హద్దులు: ఉత్తరం: మద్ది చిట్టి బాబు యొక్క ఆస్తి, తూర్పు: పంచాయతీ బజారు, దక్షిణం: గేర మోజేష్ యొక్క ఆస్తి, పడమర: కాకి అంకయ్య యొక్క ఆస్తి.

2 — రుణగ్రహీత(లు)/తనఖాదారు(లు)/హామీదారు(లు)/సహ-పూచీదారు(లు): (1). శ్రీ. చెట్టి వెంకట స్వామి, తండ్రి: చెట్టి రామ మూర్తి, 4-132, మద్దిరాల, ముప్పాళ్ల గ్రామం, నాగులుప్పలపాడు మండలం, ప్రకాశం జిల్లా, ఆంధ్రప్రదేశ్-523181. (2). శ్రీ. చెట్టి రామ మూర్తి అలియాస్ శ్రీ రామ మూర్తి, తండ్రి: చెట్టి దత్తయ్య, 4-132, మద్దిరాల, ముప్పాళ్ల గ్రామం, నాగులుప్పలపాడు మండలం, ప్రకాశం జిల్లా, ఆంధ్రప్రదేశ్-523181.
డిమాండ్ నోటీసు తేది: 25.09.2024, స్వాధీనత నోటీసు తేది: 24.12.2024
బకాయి మొత్తం: రూ. 8,39,993/- (అక్షరాల ఎనిమిది లక్షల ముప్పై తొమ్మిది వేల తొమ్మిది వందల తొంభై మూడు రూపాయలు మాత్రమే) నోటీసు అందిన తేది నుండి 60 రోజులలోగా చెల్లించవలెను.
స్థిరాస్తి వివరములు: ప్రకాశం జిల్లా, నాగులుప్పలపాడు మండలం, ముప్పాళ్ల గ్రామం, మద్దిరాల, వార్డు నెం. 4, సర్వే నెం. 17, డోర్ నెం. 4-132 నందు శ్రీ చెట్టి శ్రీ రామ మూర్తి పేరున గల 875.54 చ॥గ॥ లేదా 735.28 చ॥మీ॥ స్థలం మరియు అందులోని రెసిడెన్షియల్ బిల్డింగ్ యావత్తు ఆస్తికి హద్దులు: ఉత్తరం: బోడుల పూర్ణయ్య, తగిలిన బుల్లెబ్బాయి, ముప్పరాజు ప్రసాద్ మరియు రమేష్ యొక్క ఆస్తి, తూర్పు: తగిలిన సుబ్బారావు యొక్క స్థలం, దక్షిణం: బోడవల చిన్నయ్య, తగిలిన సింగయ్య మొదలగు వారి ఆస్తి, పడమర: పంచాయతీ బజారు.

దర్శి బ్రాంచ్ — బ్రాంచ్ మేనేజర్ పేరు: శ్రీ. ప్రతాప్ రెడ్డి — ఫోన్ నెం. 9952428320

3 — రుణగ్రహీత(లు)/తనఖాదారు(లు)/హామీదారు(లు)/సహ-పూచీదారు(లు): శ్రీమతి. ఇస్తలమూడి రాఘలత, భర్త: చెన్నా రెడ్డి, డి.నెం. 14-171ఏ, పూచలమెట్ట, దర్శి, ప్రకాశం జిల్లా-523247.
డిమాండ్ నోటీసు తేది : 27.09.2024, స్వాధీనత నోటీసు తేది: 23.12.2024
బకాయి మొత్తం: రూ. 12,19,482/- (అక్షరాల పన్నెండు లక్షల పంతొమ్మిది వేల నాలుగు వందల ఎనభై రెండు రూపాయలు మాత్రమే) నోటీసు అందిన తేది నుండి 60 రోజులలోగా చెల్లించవలెను.
స్థిరాస్తి వివరములు: ప్రకాశం జిల్లా, దర్శి గ్రామం & మండలం, పూచలమెట్ట, దర్శి గ్రామం, సమీప డోర్ నెం. 14-410, లక్ష్మి టింబర్ డిపో దగ్గర మరియు తూర్పువైపు ఏరియా, సర్వే నెం. 68/2A, ప్లాట్ నెం. 27 & 28, శ్రీమతి. ఇస్తలమూడి రాఘలత పేరున గల 338.00 చ॥గ॥ లేదా 282.61 చ॥మీ॥ స్థలం మరియు అందులోని ఆర్‌సిసి రూఫ్ రెసిడెన్షియల్ బిల్డింగ్ యావత్తు ఆస్తికి హద్దులు: ఉత్తరం: ఇస్తలమూడి చెన్నా రెడ్డి యొక్క మిగతా స్థలం, తూర్పు: 15 అ॥ వెడల్పు రోడ్డు, దక్షిణం: ముకాల శ్యామల యొక్క స్థలం, పడమర: ఇస్తలమూడి చెన్నా రెడ్డి యొక్క మిగతా స్థలం. (రిజిస్టర్డ్ డాక్యుమెంట్ నెం. 7/2010 తేది 01.01.2010).

4 — రుణగ్రహీత(లు)/తనఖాదారు(లు)/హామీదారు(లు)/సహ-పూచీదారు(లు): (1). శ్రీమతి. ఇస్తలమూడి రమణమ్మ, భర్త: బ్రహ్మారెడ్డి, డి.నెం. 14-171, పూచలమెట్ట, దర్శి, ప్రకాశం జిల్లా-523247. (2). శ్రీ. ఇస్తలమూడి వెంకటేశ్వర రెడ్డి, తండ్రి: బ్రహ్మ రెడ్డి, శ్రీ లక్ష్మీ టైర్స్ ఏజెన్సీస్, అలోనగర్, అద్దంకి రోడ్డు, దర్శి, ప్రకాశం జిల్లా-523247.
డిమాండ్ నోటీసు తేది : 27.09.2024, స్వాధీనత నోటీసు తేది: 23.12.2024
బకాయి మొత్తం: రూ. 12,56,637/- (అక్షరాల పన్నెండు లక్షల యాభై ఆరు వేల ఆరు వందల ముప్పై ఏడు రూపాయలు మాత్రమే) నోటీసు అందిన తేది నుండి 60 రోజులలోగా చెల్లించవలెను.
స్థిరాస్తి వివరములు: ప్రకాశం జిల్లా, దర్శి మండలం, చింతలపాలెం రెసిడెన్షియల్ లొకాలిటీ, ఇసిఆర్ మోడల్ గ్రామం, వార్డు నెం. 14, దర్శి గ్రామ సర్వే నెం. 726, సబ్ డివిజన్ తరువాత 726/3, ప్లాట్ నెం. 232 నందు శ్రీమతి. ఇస్తలమూడి రమణమ్మ పేరున గల 165.00 చ॥గ॥ లేదా 137.96 చ॥మీ॥ స్థలం మరియు అందులోని ఆర్‌సిసి రూఫ్ రెసిడెన్షియల్ బిల్డింగ్ యావత్తు ఆస్తికి హద్దులు: ఉత్తరం: ప్లాట్ నెం. 231 స్థలం, తూర్పు: ప్లాట్ నెం. 233 స్థలం, దక్షిణం: 40 అ॥ వెడల్పు రోడ్డు, పడమర: 40 అ॥ వెడల్పు రోడ్డు. (రిజిస్టర్డ్ డాక్యుమెంట్ నెం. 4919/2018 తేది 12.07.2018).

5 — రుణగ్రహీత(లు)/తనఖాదారు(లు)/హామీదారు(లు)/సహ-పూచీదారు(లు): (1). శ్రీ. గుండవనేని వెంకటేష్, తండ్రి: సుబ్బారావు, డి.నెం. 4-40, గార్లపేట గ్రామం, మర్రిపూడి మండలం, ప్రకాశం జిల్లా-523247. (2). శ్రీ. పోకూరి నారాయణ, తండ్రి: వెంకటరావు, డి.నెం. 1-74, సామంతపూడి, దర్శి, ప్రకాశం జిల్లా-523247.
డిమాండ్ నోటీసు తేది : 27.09.2024, స్వాధీనత నోటీసు తేది: 23.12.2024
బకాయి మొత్తం: రూ. 34,52,872/- (అక్షరాల ముప్పై నాలుగు లక్షల యాభై రెండు వేల ఎనిమిది వందల డెబ్బై రెండు రూపాయలు మాత్రమే) నోటీసు అందిన తేది నుండి 60 రోజులలోగా చెల్లించవలెను.
స్థిరాస్తి వివరములు: ప్రకాశం జిల్లా, దర్శి మండలం, చింతలపాలెం రెసిడెన్షియల్ లొకాలిటీ, ఇసిఆర్ మోడల్ గ్రామం, వార్డు నెం. 14, దర్శి గ్రామ సర్వే నెం. 726/1, శ్రీ. గుండవనేని వెంకటేష్ పేరున గల 278.66 చ॥గ॥ లేదా 233.00 చ॥మీ॥ స్థలం (ప్లాట్ నెం. 24 పడమరవైపు 80.66 చ॥గ॥, ప్లాట్ నెం. 25 పడమరవైపు 80.66 చ॥గ॥ మరియు ప్లాట్ నెం. 26 తూర్పువైపు 117.33 చ॥గ॥) మరియు అందులోని ఆర్‌సిసి రూఫ్ రెసిడెన్షియల్ బిల్డింగ్ యావత్తు ఆస్తికి హద్దులు: ఉత్తరం: 33 అ॥ వెడల్పు రోడ్డు, తూర్పు: ప్లాట్ నెం.24, 25 లోని మిగతా స్థలం, దక్షిణం: ప్లాట్ నెం. 23 మరియు ప్లాట్ నెం. 26 లోని మిగతా స్థలం, పడమర: ప్లాట్ నెం. 26 లోని మిగతా స్థలం. (రిజిస్టర్డ్ డాక్యుమెంట్ నెం. 8948/2018 తేది 07.12.2018).

6 — రుణగ్రహీత(లు)/తనఖాదారు(లు)/హామీదారు(లు)/సహ-పూచీదారు(లు): (1). శ్రీమతి. లక్కు వెంకట రమణ, భర్త: వెంకట నరస రెడ్డి, 3, పాతరెడ్డి పాలెం, పొతకమూరు, ప్రకాశం జిల్లా-523252. (2). శ్రీమతి. నెల్లుట్ల దుర్గ అనీష, భర్త: కళ్యాణ్ శ్రీనివాస్, సంస్కృతి విద్యాలయ, అద్దంకి రోడ్డు, దర్శి, ప్రకాశం జిల్లా-523247.
డిమాండ్ నోటీసు తేది : 27.09.2024, స్వాధీనత నోటీసు తేది: 23.12.2024
బకాయి మొత్తం: రూ. 22,33,311/- (అక్షరాల ఇరవై రెండు లక్షల ముప్పై మూడు వేల మూడు వందల పదకొండు రూపాయలు మాత్రమే) నోటీసు అందిన తేది నుండి 60 రోజులలోగా చెల్లించవలెను.
స్థిరాస్తి వివరములు: ప్రకాశం జిల్లా, దర్శి మండలం, చింతలపాలెం రెసిడెన్షియల్ లొకాలిటీ, ఇసిఆర్ మోడల్ గ్రామం, వార్డు నెం. 14, దర్శి గ్రామ సర్వే నెం. 726, సబ్ డివిజన్ తరువాత 726/3, ప్లాట్ నెం. 231 నందు శ్రీమతి. లక్కు వెంకట రమణ పేరున గల 165.00 చ॥గ॥ లేదా 137.96 చ॥మీ॥ స్థలం మరియు అందులోని ఆర్‌సిసి రూఫ్ రెసిడెన్షియల్ బిల్డింగ్ యావత్తు ఆస్తికి హద్దులు: ఉత్తరం: ప్లాట్ నెం. 230 స్థలం, తూర్పు: ప్లాట్ నెం. 234 స్థలం, దక్షిణం: ప్లాట్ నెం. 232 స్థలం, పడమర: 40 అ॥ వెడల్పు రోడ్డు. (రిజిస్టర్డ్ డాక్యుమెంట్ నెం. 4920/2018 తేది 12.07.2018).

7 — రుణగ్రహీత(లు)/తనఖాదారు(లు)/హామీదారు(లు)/సహ-పూచీదారు(లు): (1). శ్రీ. పర్వతనేని నరేంద్ర, తండ్రి: మాలకొండయ్య, డి.నెం.1-77, మెయిన్ బజారు, రాజంపల్లి, దర్శి మండలం, ప్రకాశం జిల్లా-523247. (2). శ్రీమతి. పర్వతనేని సోనియా చౌదరి, భర్త: నరేంద్ర, డి.నెం.1-77, మెయిన్ బజారు, రాజంపల్లి, దర్శి మండలం, ప్రకాశం జిల్లా-523247.
డిమాండ్ నోటీసు తేది : 27.09.2024, స్వాధీనత నోటీసు తేది: 23.12.2024
బకాయి మొత్తం: రూ. 20,03,785/- (అక్షరాల ఇరవై లక్షల మూడు వేల ఏడు వందల ఎనభై ఐదు రూపాయలు మాత్రమే) నోటీసు అందిన తేది నుండి 60 రోజులలోగా చెల్లించవలెను.
స్థిరాస్తి వివరములు: ప్రకాశం జిల్లా, దర్శి మండలం, చింతలపాలెం రెసిడెన్షియల్ లొకాలిటీ, ఇసిఆర్ మోడల్ గ్రామం, వార్డు నెం. 14, దర్శి గ్రామ సర్వే నెం. 726, సబ్ డివిజన్ తరువాత 726/2, ప్లాట్ నెం. 58 నందు శ్రీ. పర్వతనేని నరేంద్ర పేరున గల 165.00 చ॥గ॥ లేదా 137.96 చ॥మీ॥ స్థలం మరియు అందులోని ఆర్‌సిసి రూఫ్ రెసిడెన్షియల్ బిల్డింగ్ యావత్తు ఆస్తికి హద్దులు: ఉత్తరం: ప్లాట్ నెం. 59 స్థలం, తూర్పు: 33 అ॥ వెడల్పు రోడ్డు, దక్షిణం: ప్లాట్ నెం. 57 స్థలం, పడమర: ప్లాట్ నెం. 52 స్థలం. (రిజిస్టర్డ్ డాక్యుమెంట్ నెం. 1190/2018 తేది 16.02.2018).

8 — రుణగ్రహీత(లు)/తనఖాదారు(లు)/హామీదారు(లు)/సహ-పూచీదారు(లు): (1). శ్రీ. పర్వతనేని మాలకొండయ్య, తండ్రి: చిన నరసయ్య, డి.నెం.1-77, మెయిన్ బజారు, రాజంపల్లి, దర్శి మండలం, ప్రకాశం జిల్లా-523247. (2). శ్రీమతి. పర్వతనేని సోనియా చౌదరి, భర్త: నరేంద్ర, డి.నెం.1-77, మెయిన్ బజారు, రాజంపల్లి, దర్శి మండలం, ప్రకాశం జిల్లా-523247.
డిమాండ్ నోటీసు తేది : 27.09.2024, స్వాధీనత నోటీసు తేది: 23.12.2024
బకాయి మొత్తం: రూ. 10,58,607/- (అక్షరాల పది లక్షల యాభై ఎనిమిది వేల ఆరు వందల ఏడు రూపాయలు మాత్రమే) నోటీసు అందిన తేది నుండి 60 రోజులలోగా చెల్లించవలెను.
స్థిరాస్తి వివరములు: ప్రకాశం జిల్లా, దర్శి మండలం, చింతలపాలెం రెసిడెన్షియల్ లొకాలిటీ, ఇసిఆర్ మోడల్ గ్రామం, వార్డు నెం. 14, దర్శి గ్రామ సర్వే నెం. 726, సబ్ డివిజన్ తరువాత 726/1, ప్లాట్ నెం. 53 నందు శ్రీ. పర్వతనేని మాలకొండయ్య పేరున గల 165.00 చ॥గ॥ లేదా 137.96 చ॥మీ॥ స్థలం మరియు అందులోని ఆర్‌సిసి రూఫ్ రెసిడెన్షియల్ బిల్డింగ్ యావత్తు ఆస్తికి హద్దులు: ఉత్తరం: ప్లాట్ నెం. 52 స్థలం, తూర్పు: ప్లాట్ నెం. 57 స్థలం, దక్షిణం: ప్లాట్ నెం. 54 స్థలం, పడమర: 33 అ॥ వెడల్పు రోడ్డు. (రిజిస్టర్డ్ డాక్యుమెంట్ నెం. 1187/2018 తేది 16.02.2018).

9 — రుణగ్రహీత(లు)/తనఖాదారు(లు)/హామీదారు(లు)/సహ-పూచీదారు(లు): (1). శ్రీమతి. పర్వతనేని సోనియా చౌదరి, భర్త: నరేంద్ర, డి.నెం.1-77, మెయిన్ బజారు, రాజంపల్లి, దర్శి మండలం, ప్రకాశం జిల్లా-523247. (2). శ్రీ. పర్వతనేని నరేంద్ర, తండ్రి: మాలకొండయ్య, డి.నెం.1-77, మెయిన్ బజారు, రాజంపల్లి, దర్శి మండలం, ప్రకాశం జిల్లా-523247.
డిమాండ్ నోటీసు తేది : 27.09.2024, స్వాధీనత నోటీసు తేది: 23.12.2024
బకాయి మొత్తం: రూ. 20,05,495/- (అక్షరాల ఇరవై లక్షల ఐదు వేల నాలుగు వందల తొంభై ఐదు రూపాయలు మాత్రమే) నోటీసు అందిన తేది నుండి 60 రోజులలోగా చెల్లించవలెను.
స్థిరాస్తి వివరములు: ప్రకాశం జిల్లా, దర్శి మండలం, చింతలపాలెం రెసిడెన్షియల్ లొకాలిటీ, ఇసిఆర్ మోడల్ గ్రామం, వార్డు నెం. 14, దర్శి గ్రామ సర్వే నెం. 726, సబ్ డివిజన్ తరువాత 726/2, ప్లాట్ నెం. 59 నందు శ్రీమతి. పర్వతనేని సోనియా చౌదరి పేరున గల 165.00 చ॥గ॥ లేదా 137.96 చ॥మీ॥ స్థలం మరియు అందులోని ఆర్‌సిసి రూఫ్ రెసిడెన్షియల్ బిల్డింగ్ యావత్తు ఆస్తికి హద్దులు: ఉత్తరం: ప్లాట్ నెం. 60 స్థలం, తూర్పు: 33 అ॥ వెడల్పు రోడ్డు, దక్షిణం: ప్లాట్ నెం. 58 స్థలం, పడమర: ప్లాట్ నెం. 51 స్థలం. (రిజిస్టర్డ్ డాక్యుమెంట్ నెం. 1192/2018 తేది 16.02.2018).

సం/- చీఫ్ మేనేజర్ & అధీకృత అధికారి, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ప్రాంతీయ కార్యాలయం, ఒంగోలు

సారాయి కేసులో మహిళ అరెస్టు

చీరాల: జిల్లా ఎక్సైజ్ ఆఫీసర్ ఆదేశాల మేరకు చీరాల ఎక్సైజ్ సీఐ పి.నాగేశ్వరరావు ఆధ్వర్యంలో ఎక్సైజ్ ఎస్సై బి.శ్రీహరి, సిబ్బంది శుక్రవారం చీరాల మండలంలోని పలు ప్రాంతాలలో దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో ఈపూరుపాలెం బ్రిడ్జి వద్ద గతంలో సారాయి కేసులో నిందితురాలిగా ఉండి పోలీసులకు దొరక్కుండా తప్పించుకు తిరుగుతున్న ఆదినారాయణపురానికి చెందిన ఆవుల అరుణ అనే మహిళను గుర్తించి అదుపులోకి తీసుకున్నారు.

ఏరియా వైద్యశాలకు ఎక్స్‌రే మిషన్ అందజేత

చీరాల అర్బన్: రోటరీ క్లబ్ చీరాల ఆధ్వర్యంలో ఎన్ఆర్ఐ తాడేపల్లి విజయకుమార్ ఆర్థిక సాయంతో రూ.45 వేలు విలువగల డెంటల్ ఎక్స్‌రే మిషన్, డెంటల్ ఫిల్మ్‌ను శుక్రవారం అందించారు. కార్యక్రమానికి ఒన్‌టౌన్ సీఐ ఎం.శ్రీనివాసరావు హాజరు కాగా ఆయన చేతుల మీదగా ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ సుభాషిణికి అందించారు. కోరిన వెంటనే రోటరీ క్లబ్ ప్రతినిధులు డెంటల్ ఎక్స్‌రే మిషన్‌ను అందించడం వలన రోగులకు చాలా ఉపయోగకరంగా ఉంటుందన్నారు. కార్యక్రమంలో క్లబ్ ప్రతినిధులు చందలూరి బాలవెంకటేశ్వరరావు, నక్కల సురేష్‌బాబు, పోలుదాసు రామకృష్ణ, కరణం శ్రీనివాసబాబు, గుర్రం రాఘవరావు, శీరాం రమేష్, మామిడాల శ్రీనివాసరావు, డివి సురేష్, జివై ప్రసాద్, స్వామి, రామారావు, కృష్ణమూర్తి, శంకరరెడ్డి సభ్యులు పాల్గొన్నారు.

మేం వచ్చిందే టైం..!

వేటపాలెం: మండల పరిషత్ కార్యాలయాల ప్రాంగణంలో గల తహశీల్దార్, ఎంపీడీఓ కార్యాలయాల్లో అధికారులు వారికి ఇష్టమొచ్చినట్లు విధులు నిర్వర్తిస్తున్నారు. శుక్రవారం తహశీల్దార్ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్ విధులకు 11 గంటలైనా రాకపోవడంతో కుర్చీ ఖాళీగా దర్శనమిచ్చింది. ఈ అధికారి ప్రతి రోజు కార్యాలయానికి ఎప్పుడు వస్తాడో, ఎప్పుడు వెళ్తాడో తెలియని పర్థితి ఉంది. ఎంపీడీఓ కార్యాలయంలో సూపరింటెండెంట్ ఉదయం 11 గంటలైనా విధులకు హాజరు కాలేదు. దీనిపై అక్కడి సిబ్బందిని విచారించగా సార్ వచ్చే సమయం అయిందని చెప్తున్నారు. అంటే సార్ 11 గంటలు దాటితేనే విధులకు ప్రతిరోజు హాజరవుతున్నారని చెప్పకనే చెప్తున్నారు. కింది స్థాయి సిబ్బందిలో ఇద్దరు మాత్రమే హాజరయ్యారు. మిగిలిన సిబ్బంది కుర్చీలు ఖాళీగా దర్శనమిస్తున్నాయి. ఎంపీడీఓ మెడికల్ లీవ్‌లో ఉండటం వల్ల చీరాల ఎంపీడీఓ ఇన్‌చార్జిగా వ్యవహరిస్తున్నాడు. అధికారులు సమయపాలన పాటించక పోవడంతో కార్యాలయ పనులపై వచ్చిన ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారు.



11 గంటలు దాటినా ఖాళీగా ఉన్న సూపరింటెండెంట్ కుర్చీ

మున్సిపల్ బడ్జెట్‌కు కౌన్సిల్ ఆమోదం

అద్దంకి రూరల్: మున్సిపల్ బడ్జెట్‌కు అద్దంకి మున్సిపల్ కౌన్సిల్ ఆమోదం తెలిపింది. మున్సిపల్ కార్యాలయంలోని కౌన్సిల్ హాలులో శుక్రవారం చైర్‌పర్సన్ ఎల్ ఎస్తేరమ్మ ఆధ్వర్యంలో సాధారణ సమావేశం నిర్వహించారు. 2025-25 బడ్జెట్‌ను కౌన్సిల్ సభ్యులు ఆమోదించారు. అనంతరం జరిగిన సమావేశంలో వైఎస్సార్ మొదటి, 20 వవార్డుల కౌన్సిలర్‌లు బాలు, కోటేశ్వరరావులు స్థానిక భవానిసెంటర్‌లో పురపాలక సంఘ పరిధిలో నిర్వహించబడుతున్న వాటర్ ప్లాంట్‌లో రూ.2 నుంచి రూ. 5కు పెంచిన విషయాన్ని కమిషనర్ దృష్టికి తీసుకువచ్చారు. ఈవిషయం తనకు తెలియదని విచారించి చర్యలు తీసుకుంటామని కమిషనర్ రవీంద్ర తెలిపారు. అలాగే స్థానిక భవానిసెంటర్‌లోని రీడింగ్ రూమ్ స్థలం కూడా అన్యాక్రాంతం కాకుండా చూడాలని కౌన్సిలర్లు కోరారు. కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్‌లు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

మహిళలకు కుట్టు మిషన్‌ల పంపిణీ

పర్చూరు (చినగంజాం): నిరుపేద మహిళల కోసం రోటరీ క్లబ్ అందించిన కుట్టుమిషన్‌లను సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా ఎదుగదల సాధించాలని పర్చూరు కోర్టు జూనియర్ సివిల్ జడ్జి పీ శాంతి అన్నారు. హైదరాబాద్ జూబ్లీహిల్స్ రోటరీ క్లబ్, పర్చూరు రోటరీ క్లబ్ సంయుక్త ఆధ్వర్యంలో శుక్రవారం పర్చూరులోని రోటరీ భవన్‌లో కుట్టు మిషన్‌ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. మూడు నెలలు పాటు కుట్టు శిక్షణ పూర్తి చేసుకున్న 20 మంది పేద మహిళలకు కుట్టు మిషన్‌లను అందజేశారు. కార్యక్రమంలో పర్చూరు రోటరీ క్లబ్ అధ్యక్షుడు తోకల కృష్ణమోహన్, కార్యదర్శి కోమటి ఆంజనేయులు, కోశాధికారి పంబి సదానందరెడ్డి,జీ.శ్రీనివాసరావు, సభ్యులు నాగబైరు శ్రీనివాసరావు, పోలిశెట్టి చంద్రశేఖర్, కోట శ్రీనివాసరావు, న్యాయవాదులు తదితరులు పాల్గొన్నారు

అద్దంకి వెల్డర్స్ యూనియన్ ఏర్పాటు



వెల్డర్స్ యూనియన్ సభ్యులతో సలహాదారు కృష్ణారెడ్డి

అద్దంకి రూరల్: అద్దంకి నియోజకవర్గ వెల్డర్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షుడుగా షేక్ అల్లాభక్షు ఆధ్వర్యంలో శుక్రవారం యూనియన్ సభ్యులతో యూనియన్ ఏర్పాటు చేశారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా గౌరవ సలహాదారుడు బీవీ కృష్ణారెడ్డి హాజరయ్యారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ యూనియన్ సభ్యులు కలిసి కట్టుగా ఉంటూ సమస్యల పరిష్కారానికి కృషిచేయాలన్నారు. కార్యక్రమంలో అద్దంకి లేబర్ అధికారి టి. మధుబాబు, ఏఐటీయూసీ నాయకులు సర్దార్‌బాయ్, శేషగిరి నాయుడు, యూనియన్ సభ్యులు పాల్గొన్నారు.